TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక


విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని వెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతాయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

సంపుటి : 1 | సంచిక :120 | prajadivvs57@gmail. com | శుక్రవారం , ఫిబ్రవరి-27, 2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 4 | వెల : 3/-




## బ్యాంకింగ్ యాప్స్‌లో 'డార్క్ ప్యాటర్న్స్'కు చెక్

### ఆర్‌బీఐ సంచలన నిర్ణయం!

బ్యాంకింగ్ యాప్‌లు, వెబ్‌సైట్లలో వినియోగదారులను గందరగోళానికి గురిచేస్తూ, వారి ప్రమేయం లేకుండా అదనపు సేవలను రుద్దే 'డార్క్ ప్యాటర్న్స్' పద్ధతులపై ఆర్‌బీఐ ఉక్కుపాదం మోపింది.

## కుమ్మెర ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ సీరియస్

- పోలీసుల నిర్లక్ష్యంపై ఆగ్రహం
- నాలుగు వారాల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం
- కలెక్టర్, ఎస్పీలకు నోటీసులు
- బాధితులకు న్యాయం చేయాలని స్పష్టీకరణ

2






## జర్నలిస్టులకు ఊరట

అక్రిడిటేషన్ కార్డుల గడువు ఏప్రిల్ 30 వరకు పొడిగింపు

జీఓ 252, 103లపై హైకోర్టులో విచారణ.. ప్రభుత్వ వివరణకు ఆదేశం


2




## భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

- మొత్తం 45మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు

2



### భారతీయ విద్యాభవన్ తరహాలో

# సర్కారు స్కూళ్లు

### ప్రైవేట్ స్కూళ్ల ఫీజులకు కళ్లెం వేసేలా చర్యలు

- మౌలిక వసతులతో పాటు..బ్రేక్‌ఫాస్ట్
- విజయ డెయిరీ ద్వారా పాల సరఫరా
- రవాణా కోసం ఎలక్ట్రిక్ బస్సుల వినియోగం
- సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

కోర్ అర్బన్ రీజియన్‌లో ప్రభుత్వ స్కూల్స్‌లో మౌలిక సదుపాయాల కల్పనపైన దృష్టి సారించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూళ్లల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉండాలని సూచించారు. గురువారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌పైన సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు

మిగతా 2 లో



02

- ఆకలినైనా సహిస్తారు కానీ ఆధిపత్యాన్ని కాదు..
- తెలంగాణ ప్రజల మనస్తత్వాన్ని గుర్తించాలి

## ప్రభుత్వ పథకాల అమలు బాధ్యత మీదే

గ్రూప్-1, 2 అధికారులకు సీఎం రేవంత్ దిశానిర్దేశం

### భారత్-ఇజ్రాయెల్

## సరికొత్త మైత్రి



### త్వరలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

- యూపీఐ విషయంలో ఇరు దేశాల మధ్య ఎంవోయూ
- ఏఐ, వ్యవసాయ రంగాల్లో 27 కీలక ఒప్పందాలు
- ఇజ్రాయిల్ పర్యటనలో ప్రధాని ప్రకటన
- భారత్‌కు రుణపడి ఉన్నానన్న నెతన్యాహు

ఇజ్రాయెల్-భారత్ మధ్య త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరనుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. అలాగే ఇజ్రాయెల్‌లో కూడా త్వరలో యూపీఐ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ మేరకు యూపీఐ పేమెంట్స్ విషయంలో ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. యూపీఐ పేమెంట్స్‌తో పాటు ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు కుదిరాయి. రెండు దేశాల మధ్య త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం జరగనున్నట్టు ఇరు దేశాల ప్రధానులు సంయుక్త ప్రకటనలో వెల్లడించారు.



## ఎన్‌సీఈఆర్‌టీ వివాదంపై మోదీ అసంతృప్తి



## భూ భారతి పేరుతో కాంగ్రెస్ మార్క్ అవినీతి

రెవెన్యూ వ్యవస్థను భ్రష్టుపట్టించిన కాంగ్రెస్ సర్కార్

మాజీ మంత్రి హరీష్ రావు విమర్శ

### ఇందిరమ్మ రాజ్యమంటే

# ఇండ్లు కూల్చడమేనా?



- పట్టాలు, పన్ను రశీదులు ఉన్నా దౌర్జన్యమా?
- బాధితులకు అండగా సుప్రీంకోర్టు దాకైనా వెళ్తాం
- కూల్చిన చోటే ఇళ్లు కట్టించి గృహప్రవేశం చేయిస్తాం
- ఖమ్మం బాధితుల పక్షాన కేటీఆర్ గర్జన



## ఇళ్లు కూలగొట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- ఆధారాలు చూపిన మంత్రి పొంగులేటి
- కేటీఆర్‌కు మంత్రుల స్ట్రాంగ్ కౌంటర్

2

అర్హులైన ప్రతి పేదవాడికి ఇంటి స్థలం, ఇల్లు కచ్చితంగా ఇస్తామని భరోసా




# జర్నలిస్టులకు ఊరట

**అక్రిడిటేషన్ కార్డుల గడువు ఏప్రిల్ 30 వరకు పొడిగింపు**

**జీఓ 252, 103లపై హైకోర్టులో విచారణ.. ప్రభుత్వ వివరణకు ఆదేశం**

రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటుపై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న కార్డుల గడువును 2026 ఏప్రిల్ 30 వరకు పొడిగిస్తూ గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అక్రిడిటేషన్ నిబంధనలకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీఓ 252 మరియు సవరించిన జీఓ 103లను సవాలు చేస్తూ తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీయూడబ్ల్యూజేఎఫ్) దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు ఈ విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాది బర్కత్ అలీ ఖాన్ వాదనలు వినిపిస్తూ.. కొత్త జీఓల వల్ల జర్నలిస్టుల వృత్తిపరమైన కార్యకలాపాలకు, వారికి అందాల్సిన సదుపాయాలకు ఆటంకం కలుగుతోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ప్రభుత్వం తరపున స్పెషల్ అడ్వకేట్ జనరల్ స్పందిస్తూ.. జర్నలిస్టులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు కార్డుల గడువును మరో రెండు నెలల పాటు (ఏప్రిల్ 30 వరకు) పొడిగిస్తున్నట్లు కోర్టుకు వివరించారు. ఈ వివరణను రికార్డులోకి తీసుకున్న ధర్మాసనం, ఏప్రిల్ నెలాఖరు వరకు పాత కార్డులే చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేసింది. అక్రిడిటేషన్ నిబంధనల మార్పుపై ఫెడరేషన్ లేవనెత్తిన అభ్యంతరాలపై పూర్తి స్థాయి వివరణ సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను నాలుగు వారాల పాటు వాయిదా వేసింది.

# కుమ్మెర ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ సీరియస్

**పోలీసుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**

**నాలుగు వారాల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం**

**కలెక్టర్, ఎస్పీలకు నోటీసులు**

**బాధితులకు న్యాయం చేయాలని స్పష్టీకరణ**



**న్యూఢిల్లీ:** నాగర్‌కర్నూల్‌లో జరిగిన కుల వివక్ష దాడి , పోలీసుల నిర్లక్ష్యంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయ్యింది. ఘటనపై నాలుగు వారాల్లోగా నివేదిక ఇవ్వాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించింది. న్యాయవాది వినోద్ హిందుస్థానీ దాఖలు చేసిన ఫిర్యాదుపై స్పందిం చిన కమిషన్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీకి నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనపై తీసుకున్న చర్యల నివేదికను నాలుగు వారాల్లోగా సమర్పించాలని ఆదేశించింది. ఈనెల 18న కుమ్మెర మల్లన్న స్వామి జాతర సందర్భంగా చిలుకేశ్వరం చంద్రకళ కుటుంబాన్ని ఆలయంలోకి ప్రవేశాన్ని నిరాకరించడంతో పాటు రెండు నెలల పసికందును ఉద్దేశపూర్వకంగా తొక్కడంతో ఆ శిశువు మరణించింది. నిందితులపై చర్యలు తీసుకోవాల్సిన చర్యలపై పోలీసులు నిర్లక్ష్యం వహించడాన్ని తప్పుపడుతూ న్యాయవాది కమిషన్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితులు నాగర్‌కర్నూల్ పోలీసు స్టేషన్‌కు వెళ్లినప్పుడు, నిందితులకు ఉన్న రాజకీయ పలుకుబడి కారణంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి అధికారులు నిరాకరించారని ఆరోపించారు. పోలీసులు రాజ్యాంగ రక్షణలు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను సైతం ఉల్లంఘించారని కమిషన్ గుర్తించిందన్నారు. నిందితులను అరెస్టు చేయడం, విధి నిర్వహణలో విఫలమైన పోలీసు అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, బాధితులకు రక్షణతో పాటు పరిహారం అందించాలని కమిషన్ పేర్కొందని వివరించారు.. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు న్యాయం జరిగే పక్రియలో రాజకీయ పలుకుబడి అడ్డంకి కాకూడదని నిర్ధారించడానికి కమిషన్ జోక్యం ఒక కీలక ముందడుగు అన్ని వినోద్ హిందుస్థానీ పేర్కొన్నారు

# ఇంటర్ పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్

**పట్టుబడ్డ నలుగురు విద్యార్థులు**



రాష్ట్రంలో బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షల రెండో రోజు గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం సెకండ్ లాంగ్వేజ్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఇంటర్ మీడియట్ బోర్డు సెక్రటరీ తెలిపారు. మొత్తం 4,63,354 మంది విద్యార్థులకు గాను 4,52,980 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని వివరించారు. 10,374 మంది గైర్హాజరయ్యారని వెల్లడించారు. వరంగల్‌లో 3, రంగారెడ్డి జిల్లాలో ఒకరు మాల్ ప్రాక్టీసు కు పాల్పడుతూ అధికారులకు పట్టుబడ్డారని పేర్కొన్నారు. వనపర్తి, వికారాబాద్, భద్రాద్రి, ఆదిలాబాద్, మంచిర్యాల, వరంగల్, సిద్దిపేట, మెదక్, కరీంనగర్, ములుగు, పెద్దపల్లి పరీక్షా కేంద్రాల పర్యవేక్షణకు పరిశీలకులను నియమించినట్లు తెలిపారు.

# భారతీయ విద్యాభవన్ తరహాలో స్కూళ్లు

మొదటి పేజీ తరువాయి

కే కేశవరావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణా రెడ్డి , విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్, అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని మార్గనిర్దేశం చేశారు. బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌లో తప్పనిసరిగా పాలు అందజేయాలని నిర్దేశిరచారు. ఇందుకోసం విజయా డైరీ నుంచి పాలు సేకరించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత కోసం ఏఐ టెక్నాలజీని వినియోగించాలని దిశానిర్దేశర చేశారు. కోర్ అర్బన్ రీజియన్ మినహా మిగిలిన నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కొక మండలంలో



ఆరుట్ల స్కూల్ తరహాలో ట్రాన్స్‌పోర్ట్‌తో సహా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ట్రాన్స్‌పోర్ట్ కోసం ఎలక్ట్రికల్ బస్సుల ఏర్పాటు పైన అధ్యాయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రైవేట్ స్కూల్స్‌లో నిబంధనలకు మించి ఫీజులు వసూలు చేస్తే అనుమతి రద్దుతో పాటు రికవరీ చేసేలా నిబంధన విధించాలని హుకుం జారీ చేశారు. ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణకు సంబంధించి రికమండేషన్స్‌ని ప్రజాభిప్రాయం కోసం వెబ్‌సైట్‌లో ఉంచాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# ప్రభుత్వ పథకాల అమలు బాధ్యత మీదే

- **ఆకలినైనా సహిస్తారు కానీ ఆధిపత్యాన్ని కాదు..**
- **తెలంగాణ ప్రజల మనస్తత్వాన్ని గుర్తుంచుకోవాలి**
- **గ్రూప్-1, 2 అధికారులకు సీఎం రేవంత్ దిశానిర్దేశం**



తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ, ఆధిపత్యాన్ని సహించబోరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసి గ్రూప్ 1 పరీక్షలను నిర్వహించి.. నియామక పత్రాలు అందించామన్నారు. గ్రూప్ 1, 2 ఉద్యోగుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలను అమ్ముకున్నామని కోర్టుల్లో లీగల్ లిటిగేషన్ పెట్టారని, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క తప్పు కూడా చేయలేదని అన్నారు. బాగా చదువుకున్న వాళ్లను టీజీపీఎస్సీలో నియమించాం. అన్ని జాగ్రత్తలతో పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించాం. మీరంతా శిక్షణ పూర్తి చేసుకొని ఉద్యోగాల్లో చేరుతున్నారు. ప్రభుత్వం మిమ్మల్నే రాష్ట్ర ప్రతినిధులుగా భావిస్తోంది. మీ ద్వారానే ప్రభుత్వ పథకాలు అమలవుతాయి. మేం ఎన్ని పాలసీలు చేసినా.. దాని అమల్లో మీరే చాలా ముఖ్యం. బాధ్యతాయుతమైన పదవుల్లో చేరుతున్నారు. ఉద్యోగవిరమణ రోజు వరకు ఇదే స్ఫూర్తితో పని చేయాలి‘ అని దిశానిర్దేశర చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులతోపాటు శిక్షణ పూర్తి చేసుకున్న 271 మంది గ్రూప్-1, 171 మంది గ్రూప్-2 అధికారులు, 51 మంది మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పేదలే ఇందిరమ్మ ప్రభుత్వ పేటెంట్


- **వెలుగుమట్లలో ఇళ్లు కూలగొట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమే**
- **ఆధారాలు చూపిన మంత్రి పొంగులేటి**
- **కేటీఆర్‌కు మంత్రుల స్ట్రాంగ్ కౌంటర్**




ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలను రాష్ట్ర మంత్రులు తీవ్రంగా ఖండించారు. “పేదలే ఇందిరమ్మ ప్రభుత్వ పేటెంట్” అని, బాధితులకు ఇళ్ల స్థలాలు మరియు ఇళ్లు ఇచ్చే పూర్తి బాధ్యత తమ ప్రభుత్వానిదేనని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. 2023 జూలై 15న వెలుగుమట్లలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వమే పేదల ఇళ్లను కూలగొట్టించిందని, ఆ సంఘటనకు సంబంధించిన ఫోటోలను ప్రదర్శిస్తూ నిలదీశారు. అప్పట్లో ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చి గాలికి వదిలేసిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు హైకోర్టు ఉత్తర్వుల మేరకు జరిగిన అక్రమ నిర్మాణాల తొలగింపుపై మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం అర్హులైన ప్రతి పేదవాడికి ఇంటి స్థలం, ఇల్లు కచ్చితంగా ఇస్తామని ఆయన భరోసా ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లక్షల కోట్ల అవినీతిపై కూడా మంత్రులు నిప్పులు చెరిగారు. కమీషన్ల కోసమే ప్రాజెక్టును తప్పుగా నిర్మించి రాష్ట్ర సంపదను సముద్రం పాలు చేశారని, కాళేశ్వరం అవినీతి సొమ్ముతోనే బీఆర్ఎస్ దేశంలోనే అత్యంత ధనిక ప్రాంతీయ పార్టీగా మారిందని విమర్శించారు. కేసీఆర్ తన పాలనలో దోచుకున్న సొమ్ముతో పేదలకు ఇళ్లు కట్టించి పాప పరిహారం చేసుకోవాలని ఎద్దేవా చేశారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ఇచ్చినా కేంద్రం స్పందించకపోవడాన్ని బట్టి చూస్తే బీజేపీ-బీఆర్ఎస్ మధ్య ఉన్న రహస్య ఒప్పందం అర్థమవుతోందని ఆరోపించారు. వచ్చే అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరై, నిర్మాణాత్మకమైన సలహాలు ఇవ్వాలని, గత ప్రభుత్వంలాగా తాము గొంతు నొక్కబోమని, ప్రతిపక్షానికి మాట్లాడే పూర్తి అవకాశం ఇస్తామని మంత్రులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు


- **మొత్తం 45మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు**
- **పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం**




తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. మొత్తం 45 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా అవసరాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఒకేసారి 45 మంది ఐఏఎస్ అధికారులకు బదిలీలు, పోస్టింగ్‌లు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల్లో కలెక్టర్ల స్థాయిలో పెద్దఎత్తున మార్పులు చోటుచేసుకున్నాయి. పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం జరిగింది. మహబూబాబాద్, మెదక్, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించారు. టీఎస్‌జీపీడీసీఎల్‌కు కొత్త సీఎండీ నియామకం జరిగింది. సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ముఖ్యకార్యదర్శిగా రాహుల్ బొజ్జా నియమితులయ్యారు. బీసీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శిగానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సంజయ్‌కుమార్, విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా దాన కిషోర్‌ను నియమించారు. ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ విభాగం కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్, దేవాదాయశాఖ కమిషనర్‌గా ఎం.హనుమంతరావు, ప్రజావాణి రాష్ట్ర నోడల్ అధికారిగా డి.దివ్యను ప్రభుత్వం నియమించింది. వీరితో పాటు పలు జిల్లా కలెక్టర్లనూ ప్రభుత్వం బదిలీ చేసింది. యాదాద్రి భువనగిరి కలెక్టర్‌గా అనురాగ్ జయంతిని నియమించింది.పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా సంజయ్ కుమార్‌ను నియమించారు. విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా దాన కిషోర్‌కు బాధ్యతలు అప్పగించారు. ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా శ్రీధర్‌ను నియమించారు. ఎండోమెంట్స్ కమిషనర్‌గా హనుమంతరావుకు కొత్త బాధ్యతలు అప్పగించారు. ఫైనాన్స్ శాఖ సెక్రటరీగా గౌరవ్ ఉప్పల్‌ను నియమించారు. ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఎన్.శ్రీధర్‌కు బాధ్యతలు అప్పగించారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా చిత్రా మిశ్రాను నియమించారు. విజయేంద్ర - మహబూబ్‌నగర్ కలెక్టర్ పదవి నుంచి సోషల్ వెల్ఫేర్ శాఖ కార్యదర్శిగా నియామకం అయ్యారు. అద్వైత్ కుమార్ సింగ్ - మహబూబాబాద్ నుంచి ఢిల్లీ తెలంగాణ భవన్ సమన్వయ శాఖకు బదిలీ అయ్యారు. సిక్తా పట్నాయక్ - నారాయణపేట్ నుంచి ఆర్థిక శాఖకు ప్రత్యేక కార్యదర్శిగా బదిలీ అయ్యారు. సందీప్ కుమార్ ఝా - జనగాం కలెక్టర్‌గా నియామకం అయ్యారు. ముష్రఫ్ అలీ ఫారూఖీ - టీఎస్‌జీపీడీసీఎల్ సీఎండీగా నియామకం అయ్యారు. జితేష్ వి.పాటిల్ - టీఎస్‌జీపీడీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. స్నేహ శబరీష్ - మహబూబాబాద్ కలెక్టర్‌గా నియామకం అయ్యారు. గరిమా అగర్వాల్- రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌గా నియామకం జరిగింది. ప్రతిమ సింగ్ - మెదక్ కలెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. అనికేత్ - భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్‌గా ,చాహత్ బజ్పాయి - హనుమకొండ కలెక్టర్‌గా,ఖుష్బూ గుప్తా - మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా , పమేలా సత్పతి - లేబర్ కమిషనర్‌గా, అనురాగ్ జయంతి - యాదాద్రి కలెక్టర్‌గా ,ప్రదీప్ జైన్ - నారాయణపేట్ కలెక్టర్‌గా నియామకం జరిగింది.

# ఏదులాపురంలో క్రికెట్ కిక్..

- మార్చి 1 నుంచి పాలేరు స్థాయి పరుగుల పండగ
- కరుణగిరి యూత్ ఆధ్వర్యంలో క్రీడా సంబరం



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 26** ప్రజా దివాస్ పాలేరు నియోజకవర్గ క్రికెట్ ప్రేమికులకు పండుగలాంటి వార్త! ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కరుణగిరి యూత్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. మార్చి 1వ తేదీ నుంచి ఏదులాపురం కరుణగిరిలోని కేంద్రీయ విద్యాలయం రోడ్డు మైదానంలో ఈ పోటీలు ప్రారంభం కానున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని అద్భుతమైన ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికితీసేందుకే ఈ మెగా టోర్నీని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**ఎనిమిది ఓవర్ల పోరు**

ఈ పోటీలు అత్యంత ఉత్కంఠభరితంగా 8 ఓవర్ల ఫార్మాట్‌లో సాగనున్నాయి. పాలేరు నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన జట్లు పాల్గొని తమ సత్తా చాటాలని నిర్వాహక కమిటీ ఆహ్వానం పలుకుతోంది. టోర్నీలో విజేతలుగా నిలిచిన జట్లకు భారీ నగదు పురస్కారాలను ప్రకటించారు. ప్రథమ విజేతకు రూ. 25,000, ద్వితీయ విజేతకు రూ. 15,000 మరియు తృతీయ విజేతకు రూ. 10,000 నగదు బహుమతులు అందజేయనున్నారు.

**క్రమశిక్షణతో కూడిన క్రీడా స్ఫూర్తి**

ఈ పోటీలలో పాల్గొనే జట్లు రూ. 799 ఎంట్రీ ఫీజుగా చెల్లించాలని, ప్రతి క్రీడాకారుడు తప్పనిసరిగా గుర్తింపు కార్డు కలిగి ఉండాలని సూచించారు. మ్యాచ్ ప్రారంభానికి 30 నిమిషాల ముందే జట్లు మైదానానికి చేరుకోవాలని, అంపైర్ల నిర్ణయమే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. ఆసక్తి గల జట్లు ఇతర వివరాల కోసం పి. సంపత్ (9912189317), జి. శ్రీకాంత్ (9908858329), నాయుడు (9490025982), పవెల్ (9100545354) నంబర్లలో సంప్రదించాలని కోరారు. ఏదులాపురం ప్రాంత క్రీడాభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి క్రీడాకారులను ఉత్సాహపరచాలని కరుణగిరి యూత్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

# పసిపాప మృతికి కారకులను శిక్షించాలి

- పెద్దపల్లి జిల్లా ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షులు మాతంగి రేవంత్,

**పెద్దపల్లి ఫిబ్రవరి 26** ప్రజా దివాస్ పెద్దపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద,నాగర్ కర్నూల్ జిల్లా కమ్మెర గ్రామంలో మల్లన్న దర్శనం కోసం వెళ్లిన రజక కులానికి చెందిన చంద్రకళ కుటుంబంపై దాడిచేసి, రెండు నెలల పసిపాప మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని పెద్దపల్లి జిల్లా ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షులు మాతంగి రేవంత్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించారు , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కుమ్మెర కొండ పై ఉన్న ఆలయాన్ని కొందరు పెత్తందారులు తమ గుప్పిట్లో ఉంచుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతూ, ఆలయం దేవాదాయ శాఖ పరిధిలోకి రాకుండా అడ్డుకుంటునా ్నరని ఆరోపించారు. చిన్నారి తల్లి ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోకుండా, దాడి చేసిన పెత్తందారులు ఇచ్చిన ఫిర్యాదును ముందుగా పరిగణనలోకి తీసుకోవడం వారి కుల వివక్షపూరిత వైఖరిని స్పష్టం చేస్తోందన్నారు. సీఎం సొంత జిల్లాలో బహుజనులపై దాడులు జరిగిన, ఇప్పటికీ రేవంత్ రెడ్డి స్పందించకపోవడం కుల దురాహంకారమని మండిపడ్డారు. ఇందుకు



కారకులైన వారిని కఠినంగా శిక్షించి, బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షులు మాతంగి రేవంత్, పెద్దపల్లి జిల్లా రజక సంఘ అధ్యక్షులు బొడ్డుపల్లి రమేష్, రజక సంఘ పట్టణ అధ్యక్షులు రామ్మూర్తి, పెద్దపల్లి జిల్లా ధర్మ సమాజం పార్టీ సుల్తానాబాద్ మండల అధ్యక్షులు ఆవునురి సతీష్, మాడుగుల సదానందం, రజక సంఘ మండల నాయకులు బూత్కూరి రాజు, వీజీూ మండల నాయకులు కాదాసీ చిరంజీవి, ఆరెపల్లి లక్ష్మణ్, బొంగురు సాయిచంద్, బొంగురు సాగర్, నరేష్, అభి.. పాల్గొన్నారు

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెలుగుమట్ల బాధితులకు పరామర్శ





**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 26** ప్రజా దివాస్ ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్లలో గూడు కోల్పోయిన బాధితులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు పరామర్శిం చారు.వెలుగుమట్ల భూదాన్ భూముల్లో సుమారు 800 కుటుంబాలకు చెందిన బడుగు వర్గాల వారు కొన్నేళ్లుగా గుడిసెలు వేసుకుని జీవనం గడుపుతున్నారు.అధికార పక్షానికి చెందిన ప్రముఖుల ప్రోద్భలంతో పోలీసుల సమక్షంలో మంగళవారం ఉదయం పేదల గుడిసెలు నేలమట్టం కావడం తెలిసిందే.ఈ దృష్ట్యా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ గురువారం మధ్యాహ్నం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు సూదన్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితర ప్రముఖులతో కలిసి వెలుగుమట్లకు వచ్చి నేలమట్టమైన గుడిసెలను పరిశీలించారు.కేటీఆర్ తదితర ప్రముఖులు బాధితులతో కలిసి నేలపై కూర్చుని తమ సంఘీభావం తెలిపారు.ఆ తర్వాత సీక్వెల్ సమీపాన అంబేడ్కర్ భవనంలో నిర్వాసితుల శిబిరాన్ని కేటీఆర్ తదితర నాయకులు సందర్శించి బీఆర్ఎస్ కొండంత అండగా ఉంటుందని భరోసానిచ్చారు, విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ అధ్యక్షుడు రేగా కాంతారావు, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య,మెచ్చా నాగేశ్వరరావు, హరిప్రియ, చంద్రావతి, నాయకులు దిండిగాల రాజేందర్,ఆర్జేసీ కృష్ణ, పగడాల నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల విందుగ ధ్వజస్తంభం ప్రతిష్ట

- మహా అన్నదానం
- పసుపు కుంకుమలతో గ్రామ మహిళలు
- వేద పండితుల పురోహితులతో గురుపూజోత్సవం
- తండోపతండాలుగా భక్తజనం..

**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 26** ప్రజా దివాస్

వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో గురువారం అంగరంగ వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట వేద పండితుల, పురోహితుల మంత్రోచ్ఛరణతో ప్రతిష్ట జరిగింది. ఈ ప్రతిష్టకు సిరిపురం భక్త ప్రజానికమే కాకుండ చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తండోపతండాలుగా వచ్చి వారి ముక్కులను తీర్చుకోవటం జరిగింది. దాదాపుగా 4000 వేల నుంచి 5 వేల దాకా భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమన్నారాయణ హనుమాన్ గోషాలను 23 గోవులతో సిరిపురంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గోశాల ఖమ్మం జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచి భారత్ కేంద్ర ప్రభుత్వం చే గుర్తింపు పొందిన గోశాలగా ఖ్యాతి నుంది. శ్రీమన్నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గో సంరక్షణ ధర్మ బద్ధకంగా ఉన్నదని శ్రీమన్నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం, కందిబండ కుటుంబ సభ్యులు, వైరా మండల అర్చకుల కమిటీ సభ్యులు, సిరిపురం గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, నేలకొండపల్లి మండలం మద్రాజుపల్లి సర్పంచ్ రావూరి కోటేశ్వరరావు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మీర్జంపేటలలో డ్రైనేజీ పనులకు శ్రీకారం

- ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా
- సర్పంచ్ పోచల శైలజ సదనందం గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్ ఫిబ్రవరి 26** ప్రజా దివాస్ మండలంలోని మిర్జాంపేట గ్రామంలో కొత్త గ్రామపంచాయతీ నుండి పాత గ్రామపంచాయతీ వరకు డ్రైనేజీ పనులను ప్రారంభించిన సర్పంచ్ పోచల శైలజ సదానందం గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణారావు సహకారంతో కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గొపగోణి సారయ్య గౌడ్ కృషితో గ్రామాన్ని మరింత అభివృద్ధి పరుస్తానని గ్రామపంచాయతీ పరిపాలన ప్రతి ఇంటికి అందిస్తానని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూల శ్యామల కుమార స్వామి, వార్డు సభ్యులు పుల్లూరి అన్విత సాగర్, గొర్రె సుమలత, గోపు హేమలత కొమురయ్య, అలాగే ఉయ్యాల కొమురెల్లి, ఉయ్యాల రాజమౌళి, ఉయ్యాల పోచాలు, కలువల జైపాల్ రెడ్డి, తిప్పని తిరుపతి, ఉయ్యాల సాయిలు, ఉయ్యాల శ్రీధర్, బండ కొండల్ రెడ్డి, కొలిపాక రాజిరెడ్డి ,ఉయ్యాల సారయ్య, ముంజల శ్రీనివాస్ గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ షెడ్యూల్ వసతి గృహం ఆకస్మిత తనిఖీ

-పదవ తరగతిలో అధికంగా మార్కులు సాధించి ఇంటర్మీడియట్ ఉచిత ప్రవేశం పొందాలి

- జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం రవీందర్



**కాల్వ శ్రీరాంపూర్ ఫిబ్రవరి 26** ప్రజా దివాస్ ప్రభుత్వ షెడ్యూల్డ్ కులముల బాలుర వసతి గృహాన్ని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం రవీందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు వసతి గృహంలోని అన్ని విద్యార్థుల గదులను వంటగదిని స్టోర్ రూమును తనిఖీ చేసి సంతృప్తి చెందడం జరిగింది . త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షలకు చక్కగా ఏకాగ్రత తో చదవగలరని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. వసతి గృహంలో చదివిన విద్యార్థులకు 10 వ తరగతి పరీక్షలలో అధికంగా మార్కులు వచ్చినచో కార్పొరేట్ కాలేజీలో ఇంటర్మీడియట్ కోసం ఉచిత ప్రవేశం కల్పించడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది అర్ రమేష్, జి. రమేష్, శ్రీనివాస్ వసతి గృహ సంక్షేమ అధికారి సత్యనారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం శంకుస్థాపన...

- గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి...
- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు



**పెద్దపల్లి ఫిబ్రవరి 26** ప్రజా దివాస్ ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణం కోసం 20 లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపన చేసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన అనంతరం ? 5 లక్షల రూపాయల నిధులతో అంగన్వాడీ భవనం రినివేషన్ చేసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ..దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్నామని అన్నారు.. గ్రామంలో జరిగే ప్రతి అభివృద్ధి పనులు గ్రామస్తులు,ాగస్వాములై నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులను నిలదీయాలని అన్నారు. గ్రామంలో అనేక అభివృద్ధి పనులతో పాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు....ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన గరిమ అగ్రవాల్

**శుభాకాంక్షలు తెలియజేసిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా అధికారులు**



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి -26 ప్రజా దివాస్** జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్లో జిల్లా కలెక్టర్ గా గరిమ అగ్రవాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి కలెక్టర్ గా గరిమ అగ్రవాల్ అక్టోబర్ 23 వ తేదీ 2025 న బాధ్యతలు స్వీకరించారు. గరిమ అగ్రవాల్ గారిని కలెక్టర్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ కు అర్చకులు ఆశీర్వచనం అందించారు.అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పలువురు జిల్లా అధికారులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో ఏవో రామ్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రావణ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తతతో ప్రాణాలు కాపాడిన కానిస్టేబుళ్లకు ప్రశంసలు, నగదు బహుమతి.




**రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిబ్రవరి 26 ప్రజా దివాస్** విధి నిర్వహణలో అప్రమత్తతతో అమూల్యమైన ప్రాణాలను కాపాడిన కానిస్టేబుళ్లు గంగరాజు, అనిల్‌లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందించి ప్రశంస పత్రాలు, నగదు బహుమతులు అందజేశారు.ఇటీవల వేములవాడ తిప్పపూర్ బస్టాండ్ వద్ద అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి సీపీఆర్ (జూ=) నిర్వహించి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ గంగరాజును, అలాగే తంగళ్ళపల్లి వద్ద మానేరు వాగులో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని ధైర్యసాహసాలతో రక్షించిన కానిస్టేబుళ్లు గంగరాజు, అనిల్‌లను ప్రత్యేకంగా అభినందించారు.ప్రాణాపాయం లెక్కచేయకుండా సమయస్ఫూర్తితో స్పందించి ప్రాణరక్షణ చేసినందుకు వారికి ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందజేసి సత్కరించారు.ప్రజల ప్రాణరక్షణే పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయమని, ఇదే సేవాభావంతో ప్రతి ఒక్కరూ విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతాయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

# ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

**-100 ఎకరాల్లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కు ఏర్పాట్లు చేయాలి**

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- ఆయిల్ పామ్ సాగు, వ్యవసాయ యాంత్రీకీకరణ, రైతుల వివరాల నమోదు, ఫెర్టిలైజర్ యాప్ పై సమీక్ష**

**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి -- 26 ప్రజా దివాస్**
ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా అధిక దిగుబడితో పాటు దీర్ఘకాలంపాటు అధిక ఆదాయాన్ని పొందవచ్చని, పంట సాగుకు రైతులు ముందుకు రావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.ఆయిల్ పామ్ సాగు, ఫెర్టిలైజర్ యాప్, వ్యవసాయ యాంత్రీకీకరణ, రైతుల వివరాల నమోదు, క్రాప్ బుకింగ్ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.జిల్లాలో క్రాప్ బుకింగ్ కోసం ఏఈఓలకు సహాయం అందించేందుకు 165 మంది వాలంటీర్లను నియమిం చామని కలెక్టర్ దృష్టికి జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. క్రాప్ బుకింగ్ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఫార్మర్స్ రిజిస్ట్రీ కింద జిల్లాలోని అందరు రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. చనిపోయిన, డబుల్ ఎంట్రీ వివరాలు జాబితాలో లేకుండా పకడ్బందిగా చేయాలని స్పష్టం చేశారు. ఏవోలు, ఏఈవోలు సంయుక్తంగా ఈ ప్రక్రియను రెండు వారాల్లో పూర్తి చేయాలని సూచించారు. వ్యవసాయ యాంత్రీకీకరణ కింద జిల్లాకు మంజూరు అయిన పరికరాలకు రైతులు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఫెర్టిలైజర్ యాప్ వినియోగం, రైతులకు అందుతున్న సేవలపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్ష చేశారు. ప్రతి ఎరువుల షాప్, పీఏసీఎస్, ప్రైవేట్ షాప్స్ వద్ద హెల్ప్ డెస్క్, సహాయకులు అందుబాటులో ఉండాలని స్పష్టం





చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.

**ఆయిల్ పామ్ సాగు పెంచాలి**
జిల్లాలోని రైతులకు ఆయిల్ పామ్ సాగుతో అధిక దిగుబడి, లాభాలు తదితర అంశాలు వివరించి సాగు విస్తీర్ణం పెంచేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. త్వరలో 100 ఎకరాల్లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులను వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు నేరుగా కలిసి మాట్లాడాలని, వారిని క్షేత్ర స్థాయి పర్యటనకు తీసుకువెళ్లాలని ఆదేశించారు. ప్రతి ఏవో, ఏఈవో 10 ఎకరాల చొప్పున ఆయిల్ పామ్ సాగు కు డీడీలు రైతులు చెల్లించేలా చూడాలని సూచించారు. రైతు వేదికల్లో కనీస వసతులు కల్పించాలని జడ్పీ సీఈవో వినోద్ కుమార్ ను కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు తదితరులు ఉన్నారు.

# అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి

**- పదో తరగతి విద్యార్థులు చదవాలి.. రాయాలి**

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- పీఎంశ్రీ కింద ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ జడ్పీ హై స్కూల్ లో పనులు, ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్**



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి - 26 ప్రజా దివాస్** పీఎంశ్రీ కింద ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలోని జడ్పీ హై స్కూల్ లో అదనపు తరగతి గదులు, సైన్సు ల్యాబ్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పీఎంశ్రీ కింద బొప్పాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత విద్యాలయంలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు, సైన్సు ల్యాబ్ నిర్మాణ పనులను కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులు, కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు. పనుల్లో మరింత వేగం పెంచాలని, రానున్న 20 రోజుల్లో పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రస్తుతం విద్యాలయంలో విద్యార్థులు సంఖ్య, ఎన్ని తరగతి గదులు ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**అన్ని సబ్జెక్టులు చదవాలి.. రాయాలి**
అనంతరం పదో తరగతి విద్యార్థుల క్లాసు రూమ్ కు వెళ్లి వారితో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థికి పదో తరగతి కీలకమని తెలిపారు. అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు చదవాలని, సమాధానాలు రాయాలని సూచించారు. ఆ సమాధానాలు మరోసారి సమీక్ష చేసుకొని, ఏమైనా తప్పులు ఉంటే సరిదిద్దుకోవాలని పేర్కొన్నారు. ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

**ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలి**
ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. బొప్పాపూర్ గ్రామంలో మంద స్వరూప ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటుండగా, కలెక్టర్ పరిశీలించి, లబ్దిదారుతో మాట్లాడారు. నిర్మాణం ఎప్పుడు మొదలు పెట్టారు? రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం అందిందా అని ఆరా తీశారు. మూడు విడుతల్లో కలిపి తనకు మొత్తం రూ. నాలుగు లక్షలు బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయని కలెక్టర్ దృష్టికి మంద స్వరూప తీసుకువెళ్లారు. మిగతా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని లబ్దిదారుకు కలెక్టర్ సూచించారు. తుది దశ పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.కార్యక్రమాల్లో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, హౌసింగ్ డీఈ ముజఫర్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, టీజీఈడబ్ల్యూఐడీసీ డీఈ సత్యనారాయణరావు, ఎంఈఓ, ఏఈలు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# పొక్సో కేసులో ఇద్దరికి 04 సం.జైలు శిక్ష, 2000/- రూపాయల జరిమాన.

**-జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికీ జైలు శిక్ష తప్పదు ,**

**శిక్షలతోనే సమాజంలో మార్పు**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిబ్రవరి 26 ప్రజా దివాస్**
నిందుతులకు శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను , పిపిలను,కోర్ట్ కానిస్టేబుల్లను అభినందించిన జిల్లా ఎస్పీ. మైనర్ బాలిక పై బలవంతపు వేధింపుల (పొక్సో) కేసులో ఇద్దరు నిందితులకు నాలుగు సంవత్సరాల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 2000/-రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు జడ్జి రాధిక జైస్వాల్ గారు గురువారం రోజున తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.వివరాల మేరకు ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన ఒక మైనర్ బాలికను 2021 సంవత్సరంలో వరుసకి అన్న అయిన తూర్పటి ప్రవీణ్ వా/శీ జానీ అను అతను బలవంతపు వేధింపులకు గురి చేయగా అట్టి విషయంలో ప్రవీణ్ తండ్రి అయిన జానీ మరియు నానమ్మ అయిన పొచవ్వ లు ఎవరికైనా చెప్తే చంపేస్తాం అని బాధితులని బెదిరించారు. ఇట్టి విషయం పై బాధితురాలి యొక్క తల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ వెంకటకృష్ణ కేసు నమోదు చేయగా దర్యాప్తు అనంతరం అప్పటి సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసినాడుప్రాసిక్యూషన్ తరపున పి.పి.లు వేముల లక్ష్మీ ప్రసాద్, పెంట శ్రీనివాస్ వాదించగా,జమీా ఎస్.ఐ రవీంద్రనాయుడు ఆధ్వర్యంలో కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్లు శ్రీనివాస్,నవీన్ లు కోర్టులో 10 మంది సాక్షులను ప్రవేశపెట్టాగా,కేసు పూర్వాపరాలను పరిశీలించిన సిరిసిల్ల పొక్సో కోర్టు జడ్జి రాధిక జైస్వాల్ గారు ఇద్దరు నిందుతులు అయినటువంటి తూర్పటి జానీ,తూర్పటి పొచవ్వకి నాలుగు సంవత్సరల జైలు శిక్ష తో పాటు ఒక్కక్కరికి 2000/- రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు.తూర్పటి ప్రవీణ్ మైనర్ కావడం వలన అతని మీద కేసు ప్రస్తుతం జువెనైల్ కోర్టులో నడుస్తుందని తెలిపారు.ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని,శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.పైకేసులలో నిందితులకి శిక్ష పడటంలో కృషి చేసిన పీపీలు వేముల లక్ష్మీ ప్రసాద్,పెంట శ్రీనివాస్,జమీా ఎస్.ఐ రవీంద్రనాయుడు,కోర్ట్ కానిస్టేబుల్ లు నవీన్, శ్రీనివాస్, అప్పటి పోలీస్ అధికారులు ఎస్.ఐ వెంకటకృష్ణ,డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,లను జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.